తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్ మహబూబాబాద్

శనివారం 30 మే 2026 | పేజీలు - 8



## గంజాయి మత్తులో వ్యక్తి హల్‌చల్

- ఆటో డ్రైవర్లు, గ్రామస్తులపై దాడి

**ఆత్మకూర్, మే 29 (జనం సాక్షి):** మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో కోళ్ల ఫారంలో పనిచేసే ఓ వ్యక్తి గంజాయి మత్తులో తెలుసా నడిరోడ్డుపై హల్‌చల్ సృష్టించిన ఘటన గ్రామంలో ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామంలోని ప్రధాన రహదారిపై వెళ్తున్న ఆటో డ్రైవర్లను అడ్డుకుని దురుసుగా ప్రవర్తించడంతో పాటు కొందరు గ్రామస్తులపై కూడా దాడి చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి ఘటనలు ఇదే కోళ్ల ఫారం లో పనిచేసే వ్యక్తుల వల్ల గతంలో కూడా అనేకసార్లు ఘటనలు జరిగినప్పటికీ పోలీసులు గాని సంబంధించిన అధికారులు మిగతా 8లో..

# బడి బస్సులు భద్రమేనా?

- స్కూల్ బస్సులకు 'ఫిట్‌నెస్' తప్పనిసరి.
- వాహనాల కండిషన్‌పై అనుమానాలు.
- కాలం చెల్లిన వాటితో ప్రాణసంకటం

**బెల్లంపల్లి, మే 29, (జనంసాక్షి) :** విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే సమయానికి స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేసుకోవాలి. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా స్కూల్ బస్సులను నడిపితే సీజ్ చేస్తాం. ఈ విషయంపై రవాణా శాఖ అధికారులు ఇప్పటికే ఆయా పాఠశాల యాజమాన్యాలకు అవగాహన కల్పించారు. మరో 12 రోజుల్లో విద్యా సంవత్సరం ప్రారంభంకానున్న నేపథ్యంలో అంతకంటే ముందే బస్సులకు మరమ్మత్తులు పూర్తి చేసుకోని ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని సూచిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించి స్కూల్ బస్సులను నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. విద్యా సంస్థల ఫిట్‌నెస్ పరీక్షలు జిల్లాలో సక్రమంగా సాగుతున్నాయి.



విద్యా సంవత్సరం ప్రారంభానికి గడువు సమీపిస్తోంది. జూన్ 12 నుంచి విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. ఇంకా 15 రోజులే గడువు ఉంది. అయినా ఫిట్‌నెస్ పరీక్షలపై యాజమాన్యాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయి. స్కూలు చైల్డ్ సేఫ్టీ సరిగ్గా లేదు. కాలం చెల్లిన వాటిని రోడ్డుపై తిప్పుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. గతంలో జిల్లాలో పలు సంఘటనలు చోటు చేసుకున్నాయి. జూన్ 12 నుంచి పాఠశాలలు పున:ప్రారంభం కానుండటంతో ప్రస్తుతం పాఠశాలలకు సెలవులు ఉండడంతో స్కూల్ బస్సులు మూలనపడ్డాయి. చాలా వరకు బస్సులు మరమ్మత్తులో ఉన్నారు. చిరిగిన సీట్లు, పగిలిన అద్దాలు, అరిగిన టైర్లు, ఫిట్నెస్ లేకపోవడం, కాలం చెల్లినవే దర్శనమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బడి బస్సులను ముందస్తుగా సిద్ధం చేసుకోవాల్సిన ప్రైవేటు యాజమాన్యాలు ఈ దిశగా చర్యలు చేపట్టలేదు. ఫిట్‌నెస్ లేకుండా బస్సులు రోడ్డుపై నడిపితే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు లేకపోలేదు. రవాణాశాఖ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**నిబంధనలు బేఖాతరు..**

పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేలోగా అయా బస్సులను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాల్సి ఉంది. సీట్లు, అద్దాలు, టైర్లు, తదితర అన్ని సక్రమంగా ఉన్నాయా.. లేదా? అనేది చూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. స్కూల్ బస్సులకు సంబంధించి 32 అంశాలతో కూడిన విధివిధానాలు పాటించాల్సి ఉంటుంది. డ్రైవర్ వయసు 60 ఏళ్లు మిగతా 8లో..

## పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- కమలాపూర్ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ • అధికారులతో డబుల్ బెడ్రూం ఇళ్ల పరిశీలన





**కమలాపూర్, మే 29 (జనం సాక్షి ) :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పర్యటించారు. కమలాపూర్,గూడూరు గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఇళ్ల లో తాగునీరు,విద్యుత్, డ్రైనేజీ,తదితర మౌలిక వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని సూచించారు. అర్హులైన వారికి మాత్రమే ఇళ్లను అందించడం జరుగుతుందని ఎటువంటి పైరవీలకు అవకాశం లేదని,ఎవరైనా ఇళ్లు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తే నేరుగా మాకు పిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్,గూడూరు సర్పంచ్ బండి వనజ,జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిద్ధార్థ నాయక్, డిఆర్డిఓ మేన శ్రీను, ఎంపీడీవో గుండె బాబు, ఎమ్మార్వో సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఉపాధి హామీ పనుల పరిశీలన ఉపాధి హామీ కూలీల సౌకర్యాలపై ఆరా**

కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధిహామీ (ఈజీఎస్) పనులను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శుక్రవారం పరిశీలించారు. ఉపాధి హామీ పనులకు ప్రతి రోజు ఎంత మంది కూలీలు వస్తున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశం వద్ద పని చేస్తున్న కూలీలతో క్షేత్రస్థాయి లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు క్రమం తప్పకుండా వస్తున్నారా అని, మహిళలను స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్నారా అని, రుణాలు తీసుకుంటే సకాలంలో కడుతున్నారా అని ఉపాధి హామీ కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఈజీఎస్ పనులు చేస్తుండగా ఫోటోలు దిగే సమయంలో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అడిగారు. ఉపాధి హామీ పనులకు 480 మంది కూలీలు హాజరవ్వడంపై, కూలీలకు సౌకర్యవంతంగా ఏర్పాటు చేసిన తాగునీరు, టెంట్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, తదితర వసతులు కల్పించడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనులు వేగంగా జరుగుతుండడంపై డిఆర్డిఓ మేన శ్రీను, ఎంపీడీవో గుండె బాబు, ఈజీఎస్ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

## రైతులు ఆందోళన చేస్తే కేసులు పెట్టి వేధిస్తారా?

- బీఆర్ఎస్..బీజేపీలవి రాజకీయాలనడం విడ్డూరమే
- దేశానికి రక్షణగా నిలిచే జవాన్‌తో పోల్చిన రైతును గుర్తించాలి
- దొంగ మానిఫెస్టో మీరు రాసి మమ్మల్ని దోషులుగా చూపించే ప్రయత్నం చేస్తుండ్లు
- దుద్దిళ్ల కుటుంబానికి ఈ ప్రాంత ప్రజలతో ఓట్ల సంబంధమే
- 40ఏండ్లుగా అధికారం ఇస్తే మా గురించి ఏనాడు ఆలోచన చేయలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**కాటారం మే 29 (జనంసాక్షి):** ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేయడం లేదని, లారీలు వస్తలేవంటూ దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్వగ్రామంలో రైతులు రోడ్డెక్కి గగ్గోలు పెడితే నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం కాటారం మండలం రేగుల గూడెంలో శ్రీరుద్ర జిన్నింగ్ మిల్ లో గోదాంలో మూడు రోజులుగా అన్లోడింగ్ కొరకు వెయిటింగ్ లో ఉన్న లారీలు, గుమ్మళపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంథని నియోజవకర్గంలో ఓ వైపు రైతులు వడ్లు కొంటలేరని ఆందోళన చేస్తుంటే మరోవైపు బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన రివ్యూలో రైతులకు ఎలాంటి సమస్యలు లేవని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ మాట్లాడుతున్నాడని ఆయన విమర్శించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతుల పక్షాన నిలబడితే బీఆర్ఎస్, బీజేపీ పార్టీ కావాలనే రాజకీయం చేస్తున్నాయనడం విడ్డూరంగా ఉందన్నారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ కళ్లు తెరిపించడానికే ప్రత్యక్షంగా ఇక్కడకు వచ్చామని, పోసిరెడ్డి అనే రైతు తన వడ్లు 50రోజుల మిగతా 8లో..

## అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడిగా సురేష్



**కమలాపూర్, మే 29 (జనం సాక్షి) :-** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం మండల స్థాయి సమావేశాన్ని జిల్లా కార్యదర్శి పుల్ల హేమంత్ కుమార్ అధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లంపల్లి షడ్రక్, ప్రధాన కార్యదర్శి పుల్ల వినోద్ కుమార్ హాజరయ్యారు. ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ స్థాయిలో బలోపేతం కోసం ప్రత్యేక దృష్టి సారించి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా యువతను మల్లించేలా కసరత్తు చేసినట్లు తెలిపారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా పుల్ల శోభన్ బాబు,అధ్యక్షుడు గా గాజుల సురేష్,ఉపాధ్యక్షులుగా కొలుగూరి రాము,ప్రధాన కార్యదర్శి గా పుల్ల సురేష్,కార్యదర్శిగా మాట్ల మహేశ్వర్, కోశాధికారి గా కొలుగూరి హవీష్, సహాయ కార్యదర్శి గా ఇనుగాల సారంగపాణి, ఆటల కార్యదర్శిగా రాహుల్ కార్యవర్గ సభ్యులుగా కుమ్మరి శ్రీనివాస్, శనిగరపు భానుచందర్, పుల్ల అనిల్, అంబాల నాగరాజు, నద్దునూరి సురేష్, మోతే అజయ్ కుమార్, మాట్ల సాయి కృష్ణ, పుల్ల అనిల్ కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి జిల్లా అధ్యక్షులు బొల్లంపల్లి షడ్రక్, ప్రధాన కార్యదర్శి పుల్ల వినోద్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుస్తూ, మండల పరిధిలోని దళిత బహుజన యువతను ఏకం చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

## విద్యార్థులను సన్మానిస్తున్న డీఈవో రంగయ్య నాయుడు



**చెన్నారావుపేట, మే 29( జనం సాక్షి):** వరంగల్ జిల్లా సోషల్ ఫోరం ఆధ్వర్యంలో 2025-2026 విద్యా సంవత్సరంలో పదవ తరగతి సోషల్ సబ్జెక్టులో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను వరంగల్ జిల్లా డిఈఓ రంగయ్య నాయుడు ఘనంగా సన్మానించారు. శుక్రవారం మర్కజి పాఠశాలలో సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల అంకితభావంతో చదవాలని ఉన్నతమైనటువంటి శిఖరాలను సాధించాలని సోషల్ ఫోరం చేసేటువంటి కార్యక్రమం మిగతా ఫోరాలకు ఆదర్శంగా ఉందని ప్రశంసించడం జరిగింది. వరంగల్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుజన్ తేజ మాట్లాడుతూ సోషల్ ఫోరం వరంగల్ జిల్లా సేవలు అద్భుతం అని కొనియాడారు. అదేవిధంగా జిల్లా సైన్స్ అధికారి కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సోషల్ ఫోరం వరంగల్ జిల్లా వారు చేసే కార్యక్రమాలు వినూత్నంగా ఉన్నాయని ప్రశంసించడం జరిగింది.అదేవిధంగా వరంగల్ జిల్లా సోషల్ ఫోరం జిల్లా అధ్యక్షులు తాటిపాముల రమేష్ మాట్లాడుతూ సోషల్ సబ్జెక్టులో 100 శాతం మార్కులు సాధించడం గర్వకారణమని దీనికి విద్యార్థులు,సోషల్ ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని తెలియజేయడం జరిగింది.ప్రధాన కార్యదర్శి పోలేపెల్లి రవి మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇలాంటి ఫలితాలను సాధించాలని సోషల్ ఫోరం అందించే సేవలు అందరూ పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఫోరం గౌరవ అధ్యక్షులు మంగ రాజన్న, ఉపాధ్యక్షులు సాంబమూర్తి, ఉప్పల సతీష్, అన్న మహేందర్ , చిట్టిబోతుల సంపత్, బిక్షపతి, కొల్లూరి శ్రీధర్, చిలివేరు శ్రీనివాస్, నేరెళ్ల రాజేందర్, బూర కుమారస్వామి, కోకిల సుధాకర్, గుడివాడ అశోక్, హనుమకొండ సోషల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బైకు అదుపుతప్పడంతో ఒకరికి తీవ్ర గాయాలు...



**చెన్నారావుపేట, మే 29 ( జనం సాక్షి):** మండలంలోని బోడ మాణిక్యం తండా గ్రామానికి చెందిన బానోతు రమేష్ అవసర నిమిత్తం ఎల్లాయగూడెం గ్రామానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో బోడమాణిక్యం తండా శివారులో మూలమలుపు వద్ద బైకు అదుపుతప్పి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108కి సమాచారం ఇవ్వగా సమాచారం అందుకున్న 108 సిబ్బంది పైలట్ వైనాల నాగరాజు, ఈఎంటీ ప్రవీణ్ కుమార్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాల పాలైన రమేష్‌కు ప్రథమ చికిత్స చేసి నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# గ్రామ ప్రజల నీటి కష్టాలు తీరుస్తున్న సర్పంచ్



**నేరడిగొండ మే29(జనంసాక్షి):** మండలంలోని వాగ్దరి గ్రామ పంచాయతీలో తలెత్తిన తాగునీటి సమస్యకు సర్పంచ్ జాదవ్ విజయ్ కుమార్ ఉప సర్పంచ్ సోయం లక్ష్మిన్ తక్షణమే స్పందించి గ్రామ ప్రజల నీటి సమస్యపై ఉపశమనం కల్పించారు.గ్రామంలోని ఏకైక చేతిపంపు పాడైపోవడంతో సేవాదాస్ నగర్ ప్రజలు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ముఖ్యంగా వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామంలో నీటి ఎద్దడి మరింత తీవ్రంగా మారింది.దీంతో గ్రామ ప్రజలు తమ సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు.సర్పంచ్ స్వయంగా పరిస్థితిని పరిశీలించి శుక్రవారం రోజున రెండు బోర్లు వేయించారు.గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చిందని,వేసవి కాలంలో నీటి కష్టాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని సర్పంచ్ జాదవ్ విజయ్ కుమార్ పేర్కొన్నారు.గ్రామ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు.తమ సమస్యపై వెంటనే స్పందించి నీటి కష్టాలు తీర్చిన పాలకవర్గ సిబ్బందికి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు సెక్రెటరీ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులను మోసం చేస్తోంది



**నెరడిగొండ మే29(జనంసాక్షి):** రైతులు అధైర్యపడోద్దని బిఆర్ఎస్ పార్టీ ప్రతి రైతులకు అండగా ఉంటుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు.శుక్రవారం రోజున మండల కేంద్రంలో గల జొన్న,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,అడిషనల్ కలెక్టర్. చిత్రు లు సందర్శించారు. అకాల వర్షంతో పంటను కాపాడుకోలేక ఆందోళన చెందుతున్న రైతులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కలిశారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే వారికి ధైర్యం చెప్పారు.లారీలు లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు తక్షణమే 10 లారీలు వచ్చేలా లారీ ఓనర్లతో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడి లారీలను కేటాయించారు.రైతులు అధైర్యపడొద్దని కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ప్రతీ రైతుకు అండగా ఉన్నారని,చివరి గింజ కొనేవరకు రైతుల కోసం మేము కొట్లాడుతామని భరోసా కల్పించారు.అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన పంటకు కొనే పరిస్థితిలో లేదని,రైతు బంధు ఇవ్వకపోగా ఎంతో కష్టంతో రైతులు పండించిన పంటలను అకాల వర్షాలకు నీటిపాలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చిత్రు స్థానిక ఎంపిడిఓ సర్పంచ్ నీలిమ రవీందర్.మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ శివారెడ్డి పీఏసీఎస్ సెంటర్ ఇంచార్జి గోలి స్వామి చైర్మన్ సాబ్లే కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎర్రగుంట చెరువును పునరుద్ధరించండి



**బెల్లంపల్లి, మే 29, (జనంసాక్షి)** బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీలోని ఎర్రగుంట చెరువును పునరుద్ధరించాలని రైతు సంఘాల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు ఎర్రగుంట చెరువును సందర్శించి మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రకుంట చెరువు రియల్ ఎస్టేట్ మాఫియా చెర నుండి కాపాడి, ధ్వంసం చేయబడ్డ చెరువును పునరుద్ధరించి, రైతులకు, మత్స్యకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ధ్వంసం అయిన చెరువును పునరుద్ధరించకుండా ఇరిగేషన్ అధికారులు చెరువు మట్టిని రైతులకు తీసుకు వెళ్లడానికి అనుమతించడం దారుణం అన్నారు. చెరువును పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయించి రైతులకు ఉపయోగకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎండి చాంద్ పాషా, అంబాల మహేందర్, ఎం పోషమల్లు తదితరులు పాల్గొన్నారు

## బలమైన బాల్యానికి వెయ్యి రోజులు కీలకం

### వైస్ చైర్మన్ అప్పాల గణేశ్ చక్రవర్తి



**నిర్మల్ బ్యూరో, మే29(,జనంసాక్షి)** నిర్మల్ పట్టణంలోని బుధవార్పేట్ అంబేద్కర్ భవన్‌లో 99 ప్రజాపాలన మహిళా వారోత్సవాల భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బలమైన బాల్యానికి వెయ్యి మెట్లు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మునిసిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులకు మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా సంక్షేమ అధికారిణి జి. వినూత్న, మునిసిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి మాట్లాడుతూ గర్భిణులు, చిన్నారులు తీసుకోవాల్సిన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణపై వివరించారు. పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి తొలి వెయ్యి రోజులు ఎంతో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ గౌరీ, స్టేట్ కళాజాత సభ్యుడు బి. సతీష్, మిషన్ శక్తి కోఆర్డినేటర్ సవిత, సఖి కోఆర్డినేటర్, శైలజ, మౌనిక, జ్యోతి, అంగన్వాడీ టీచర్లు శైలజ, సదాలక్ష్మి, ఉమా, వాణి, వనిత, షాలిని తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన చైర్పర్సన్ దంపతులు



**బెల్లంపల్లి, మే 29, (జనంసాక్షి)** బెల్లంపల్లి మున్సిపల్ ఛైర్పర్సన్ దంపతులు దావ స్వాతి రమేష్ శుక్రవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈసందర్భంగా బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని వివిధ సమస్యలను, అవసరమైన ప్రగతి పనులను గూర్చి ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుత బెల్లంపల్లి మున్సిపాలిటీ స్థితిగతులను వివరించి అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### ఆగని అక్రమ మట్టి రవాణా

# ఏదేచ్ఛగా మట్టిని తోడేస్తున్న వైనం.....





**భీమిని మే 30 జనం సాక్షి** మంచిర్యాల జిల్లా భీమిని మండలంలోని గ్రామపంచాయతీలో అక్రమ మట్టి రవాణా యదేచ్చగా కొనసాగుతోంది అక్రమ రవాణాపై సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో మట్టి మాఫియా చెల్లరేగిపోతోంది దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. భీమిలి మండలంలోని 12 గ్రామపంచాయతీలో అక్రమ మట్టి రవాణా యదేచ్ఛగా ఇష్టా రీతిన కొనసాగుతోంది. సంబంధిత శాఖ అధికారులు మట్టి రవాణాపై మిన్నకుండిపోవడంతో మట్టి మాఫియా మండలంలో చెలరేగిపోతోంది. ఎక్కడపడితే అక్కడ మట్టిని తోడేస్తూ అక్రమ రవాణా దారులు తమ జేబులో నింపుకుంటున్నారు దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. మండలంలో అక్రమ మట్టి రవాణా చేసే వ్యక్తులు గ్రూప్ గా తయారై జెసిబిల ద్వారా ఎక్కడపడితే అక్కడ మట్టిని తోడేస్తూ కాసుల పంట పండించుకుంటున్నారు దీనికి తోడు సంభనేత శాకా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో వీరి ఆగడాలు చెల్లరేగిపోతున్నాయి. ఇందిరమ్మండ్ల పేరుతో మట్టిని తోడేస్తూ జేబులో నింపుకుంటున్నారు అక్రమ రవాణా దారులు. మండలంలో గనుల శాఖకు సంబంధించిన అధికారులు ఎవరూ లేకపోవడంతో గత కొన్నిడ్లుగా ఈ వ్యవస్థ ఇలాగే కొనసాగుతోంది. రెవెన్యూ అధికారులు కూడా ఈ విషయంపై దృష్టి సాధించకపోవడంతో వీరికి అడ్డు అదుపు లేకుండా పోయింది. ఇలా తోడేసుకుంటూ పోతే కొద్ది రోజుల తర్వాత మట్టి దొరకని పరిస్థితి ఏర్పడుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై సంబంధిత గనుల శాఖ ఎందుకు మిన్నకుండిపోతోంది. అక్రమం మట్టి రవాణాపై దృష్టి సారించకపోవడంలోని అంతర్జామేమిటనేది అర్థం కాని పరిస్థితి నెలకొంది. అక్రమ మట్టి రవాణా దారులు కూడా దొరికితే దొంగ దొరకకపోతే దొర అన్న చందంగా వ్యవహరిస్తూ మట్టిని రవాణా చేస్తూ జీవుల్నింపుకుంటున్నారు. సంబంధిత గనుల శాఖ అధికారులు ఈ విషయాన్ని మామూలుగా తీసుకుంటున్నారా అనే అనుమానాలు కూడా తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ఈ వ్యవస్థ మొత్తం స్థానిక సర్పంచులు వెనుక ఉండి నడిపిస్తున్నారని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అధికార పార్టీ అండదండలు కూడా ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి ఇప్పటికైనా సంబంధిత ధరల శాఖ అధికారులు మండలంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమ మట్టి రవాణాను అడ్డుకోకపోతే ప్రభుత్వానికి భారీగా నష్టం వాటిల్లి ప్రమాదం ఉంది.

# పెన్ గంగా నదిలో మునిగి బాలుడి మృతి



**ఆదిలాబాద్ ప్రతినిధి,(జనంసాక్షి);** ప్రమాద వశాత్తూ పెన్ గంగా నదిలో మునిగి ఓ బాలుడు మృతి చెందిన సంఘటన ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని సాంగిడి గ్రామ శివారు గంగా నదిలో చోటు చేసుకుంది.బేల మండల కేంద్రానికి చెందిన బేతం సాయిదీప్(13) ప్రమాద వశాత్తూ గంగా నదిలో మునిగి మృతి చెందాడు. ఈ ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. గంగమ్మ తల్లికి బోనం వేయడానికి వెళ్ళిన సమయంలో ఈ ఘటన జరిగింది. సాయిదీప్ అనుకోకుండా ప్రమాద వశాత్తూ నదిలో పడి నీటి మడుగులో మునిగిపోవడంతో ప్రాణాలు కోల్పోయినట్లు స్థానికులు భావిస్తున్నారు. అప్పటిదాక తోటి వారితో కలిసి ఆడుతూ పాడుతూ కలిసి తిరిగిన సాయిదీప్ మృతి చెందటంతో అక్కడున్న వారు కన్నీరుమున్నీరయ్యారు.

# ఘనంగా జాతియ సాంకేతిక దినోత్సవం




**స్టేషన్ ఘన్పూర్, మే 29 ( జనం సాక్షి ) :** కేంద్ర ప్రభుత్వం మేర యువ భారత్ వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో జాతియ సాంకేతిక దినోత్సవం పట్టణ కేంద్రంలో హాని కంప్యూటర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నీల రాకేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రోగ్రాం కో ఆర్డినేటర్ నవిన్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం దేశ శాస్త్ర, సాంకేతిక రంగాల విజయాలను గుర్తుచేసు కుంటూ, ఎంతో గర్వంగా జాతీయ సాంకేతిక దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. 1998 మే 11వ తేదీన భారతదేశం రాజస్థాన్‌లోని పోఖ్రా న్‌లో నిర్వహించిన ఆపరేషన్ శక్తి (అణుపరీక్షలు) ద్వారా యావత్ ప్రపంచానికి మన సత్తాను చాటి చెప్పిందని,అదేరోజున భారతదేశం మొట్టమొదటి స్వదేశీ విమానం హంస-3 ను విజయవంతంగా ప్రదర్శించిందని,అప్పటి నుంచి ఈ చారిత్రాత్మక రోజును మనం సాంకేతిక దినోత్సవంగా జరుపు కుంటున్నామని తెలిపారు.ఈ సంవత్సరం 2026 జాతీయ సాంకేతిక దినోత్సవం అందరి అభివృద్ధి కోసం బాధ్యతాయుతమైన ఆవిష్కరణలు జరు పుకుంటున్నామని అన్నారు.నేడు సైన్సు, టెక్నాల జీ కేవలం పరిశోధనలకే పరిమితం కాకుండా, సామాన్య ప్రజల జీవితాలను సులభతరం చేయ డానికి ఉపయోగపడుతున్నాయని,వ్యవసాయం, వైద్యం, అంతరిక్ష పరిశోధనలు, డిజిటల్ చెల్లింపు ల వంటి ప్రతి రంగంలోనూ భారత్ సాధిస్తున్న ప్రగతి అద్భుతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హాని కంప్యూటర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నీల రాకేష్, కన్వీనర్ నీల వెంకటేశ్వర్లు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ నవిన్ యాదవ్, ట్రైనార్స్ సంధ్య, చందర్,ఇన్స్టి ట్యూట్ లోని విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యురాలుగా బూర్ల లత శంకర్



**స్టేషన్ ఘన్పూర్, మే 29 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యురా లుగా శివునిపెల్లికి చెందిన బూర్ల లత శంకర్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. కో ఆప్షన్ సభ్యురాలు గా ఎన్నికైన బూర్ల లత శంకర్ ముదిరాజ్‌కు మాజీఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బూర్ల లత శంకర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు, మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.తనికి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి,ఎంపీ కడియం కావ్య కు, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కు, కమిషనర్ రాధాకృష్ణకు, కౌన్సిలర్లకు, ప్రజా ప్రతినిధులకు నాయకులకు, కృతజ్ఞతలు తెలిపారు. బూర్ల లతా శంకర్ ఎన్నిక పట్ల ముదిరాజ్ సంఘం సభ్యులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆమెకు అభినందనలు తెలిపారు.

### విద్య వైద్యం అందించడమే లక్ష్యంగా

# ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషి

**ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు**



**స్టేషన్ ఘన్పూర్, మే 29 ( జనం సాక్షి) :** మెరుగైన విద్య వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషి చేస్తున్నా రని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. చిల్పూరు మండలం లోని పల్లగుట్ట మారెపల్లిగూడెం పరిధిలో గ్రామ సర్పంచ్ ఎనగం దుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న పాఠశాల ప్రహరి గోడ నిర్మా ణ పనుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై న పొట్లపల్లి శ్రీధర్ రావు పనులను ప్రారంభించా రు. ఈ సందర్భంగా పొట్లపల్లి శ్రీధర్ రావు మాట్లా డుతూ మెరుగైన విద్య, వైద్యం, అందించడమే ప్రధాన లక్ష్యంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషి చేస్తున్నారని తెలిపారు. చిల్పూర్ మండలం అభి వృద్ధి పనుల విషయంలో ఎమ్మెల్యే నూతన ప్రణా ళికలతో ఉన్నారని రానున్న రోజుల్లో నియోజకవ ర్గాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దార రాజు, ఉపసర్పంచ్ ఎండి రఫీ, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు,దేవస్థానం డైరెక్టర్ రత్నాకర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ పేరాల సుధాకర్, ఏఈ శ్రీని వాస్, ఏపిఎం నరేందర్, కార్యదర్శి సాంబరాజు, కరోబార్ జీడి ఆనందం,దుర్గాప్రసాద్, జీడి రమేష్, యాదగిరి ,ఫీల్డ్ అసిస్టెంట్ యాకరాజు,మర్రి ఇస్రం శ్రీనివాస్, దారా అశోక్ పాల్, దావీదు, కుంచాల సంపత్ రాజ్,మచ్చ హరీష్,అంజి,దిలీప్ యువజన నాయకులు కృష్ణ,మనోజ్ ,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్‌లో నేరేడు సందడి



**రామకృష్ణాపూర్, మే 29 (జనంసాక్షి):** వేసవి కాలం ముగింపు దశకు చేరుకోగా మార్కెట్‌లలో నేరేడు పండ్ల సందడి నెలకొంది. నల్లటి రంగులో మెరిసే ఈ పండ్లను కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ మార్కెట్‌లకు భారీగా నేరేడు పండ్లు చేరుతున్నాయి. రుచికరమైన ఈ పండ్లకు ఆరోగ్య ప్రయోజనాలు ఎక్కువగా ఉండటంతో ప్రజలు ప్రత్యేకంగా కొనుగోలు చేస్తున్నారు. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు నేరేడు పండ్లను ఎక్కువగా తీసుకుంటున్నారు. నేరేడు పండ్లు రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణకు కొంతమేర ఉపయోగపడతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. నేరేడు పండ్లలో విటమిన్ సీ, ఐరన్, కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటంతో శరీరానికి శక్తిని అందించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచుతాయని పేర్కొంటున్నారు. జీర్ణక్రియ మెరుగుపడటంతో పాటు శరీరానికి చల్లదనాన్ని అందిస్తాయని అంటున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో నేరేడు పండ్ల ధర రూ.80 నుంచి రూ.150 వరకు పలుకుతోంది. సీజన్ తక్కువ కాలం మాత్రమే ఉండటంతో ప్రజలు ముందుగానే కొనుగోలు చేస్తున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఇష్టపడే ఈ పండ్లకు రోజురోజుకూ డిమాండ్ పెరుగుతోంది.

# మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు ప్రారంభం

### అక్కల్ చెడ గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్



**చెన్నారావుపేట, మే 29( జనం సాక్షి):** మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో మహిళ సమాఖ్య భవనానికి గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు గ్రామ కాంగ్రెస్ నాయకులు మహిళలు ఎమ్మెల్యే మాధవ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రూ.10 లక్షలతో మహిళా సమాఖ్య భవనాన్ని మంజూరి చేసి స్వయంగా ఆయన చేతుల మీదుగా శంకు స్థాపన చేసారు. గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి ఆధ్వర్యంలో భూమి పూజ చేయడం జరిగింది.గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జీవో లేని పేపర్లు తీసుకొచ్చి మహిళల ఓట్లు దండుకోవడానికి మహిళ భవనం నిర్మిస్తామని మాయ మాటలు చెప్పడం జరిగిందని మహిళా ఓట్లు దండుకోవడానికి డ్రామాలు చేసారని ఎద్దేవాచేసారు. స్థానిక ఎన్నికల్లో మా నేత ఎమ్మెల్యే దొంతి ఇచ్చిన మాట మేరకు ఈ రోజు ముగ్గు పోయడం జరిగిందని అన్నారు.మా నేత ఎమ్మెల్యే దొంతి సూచనల ప్రకారం ప్రతి పని గ్రామ ప్రజల కోసం చేస్తామని మాయ మాటలు చెప్పే సంస్కృతి మా నాయకులకు గాని మా కార్యకర్తలకు గాని లేదని ఆమె స్పష్టం చేసారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కక్కెర్ల రజిత శ్రీను, ఏఈ ఉదయ్ కుమార్, వార్డు సభ్యులు రాణి చిన్న శ్రీను, వివో అధ్యక్షురాలు ముత్యం సరస్వతి, సిఏ మహేందర్, మేస్త్రి సదానందం, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య అరవింద్, పెద్దలు ఊమ్మా, కరెడ్ల అనూష, కోరే ప్రమీల, గ్రామ పంచాయతీ సిబ్బంది రాజు, ఎల్లా గౌడ్, కొమ్మాలు, తదితరులు పాల్గొన్నారు.

# కో ఆప్షన్ సభ్యుడిగా గన్ను నరసింహులు



**స్టేషన్ ఘన్పూర్, మే 29 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుడి గా పట్టణ కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిన గన్ను నరసింహులు ఎన్నికయ్యారు. కో ఆప్షన్ సభ్యుడి గా ఎన్నికైన గన్ను నరసింహులు కు శుక్రవారం మాజీఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గన్ను నరసింహులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు, మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.తనికి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి,ఎంపీ కడియం కావ్య కు, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కు, కమిషనర్ రాధాకృష్ణకు, కౌన్సిలర్లకు, ప్రజాప్రతిని ధులకు నాయకులకు, కృతజ్ఞతలు తెలిపారు. గన్ను నరసింహులు ఎన్నికపట్ల ఆర్యవైశ్యసంఘం సభ్యులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు, ఆయ నకు అభినందనలు తెలిపారు.

# అర్హత ఉన్న వారు పింఛన్లు దరఖాస్తు చేసుకోండి

### పోలారం గ్రామ సర్పంచ్ అంబాల రాజబాబు



**మహా ముత్తారం మే 29 (జనం సాక్షి)** అర్హత కలిగిన వారందరూ పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలని పోలారం గ్రామ సర్పంచ్ అన్నారు. శుక్రవారం పోలారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచి అంబాల రాజబాబు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో గ్రామ అభివృద్ధి పలు సమస్యల కోసం సమావేశం అనంతరం పెన్షన్ల దరఖాస్తులు అర్హులైన వారు గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. దరఖాస్తులన్నీ పంచాయతీ కార్యదర్శి గారికి అందజేస్తే వచ్చే నెల రెండో తారీకు నుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆన్లైన్ చేస్తారని తెలియజేశారు. గ్రామస్తులు కొంతమంది దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓల్లాల శాంత, వార్డు సభ్యులు ఏనుగు మౌనిక రాజేందర్, వేల్పుల రాజేశ్వరి సంతోష్, వేల్పుల అర్జయ్య, వేల్పుల ప్రభాకర్, మధుకర్, గాదె సారయ్య, లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాల్క సుమన్ వాఖ్యలను ఖండించిన అబ్దుల్ అజీజ్



**రామకృష్ణాపూర్, మే 29 (జనంసాక్షి):** చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కార్మికులను, కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా చేసిన వాఖ్యలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అబ్దుల్ అజీజ్ తీవ్రంగా ఖండించారు. పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సింగరేణి ఆస్తులను ధ్వంసం చేయాలంటూ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడిన బాల్క సుమన్ పై మానవ హక్కుల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో చెన్నూరు ఎమ్మెల్యేగా ఉన్న బాల్క సుమన్ ఈ ప్రాంత యువతను చెడు మార్గంలోకి తీసుకెళ్లారే తప్ప ఉపాధి అవకాశాలను కల్పించలేదని మండిపడ్డారు. నియోజకవర్గ అభివృద్ధిపై రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ఒక విజన్ తో ముందుకెళుతున్నారని, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రత్యక్షంగా సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కార దిశగా ప్రత్యేకంగా నిధులను తీసుకొస్తున్నారన్నారు . చిత్తశుద్ధి లేని బాల్క సుమన్ ను వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించి హైదరాబాద్ కి పరిమితం చేస్తామని నొక్కి చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి గోపతి బానేష్, నాయకులు గాండ్ల సమ్మయ్య, మహంకాళి శ్రీనివాస్, మెట్ట సుధాకర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో భారీ చేరికలు



**తాండూర్, మే 29( జనం సాక్షి)** మంచిర్యాలజిల్లా :తాండూరు మండలం అచ్చులాపూర్ గ్రామ పంచాయతీ లో గడ్డం వినోద్ మరియు మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి మరియు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు మరియు తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆదేశాల మేరకు తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పెద్దబోయిన శంకర్ మరియు అచ్చులాపూర్ సర్పంచ్ మరిశెట్టి శ్రీనివాస్ ప్రవంతి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పుప్పాల తిరుపతి మరియు కార్యకర్తలనీ అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి కండువాలు కప్పడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బండి పోషం ,వార్డు సభ్యులు దాగం పాపయ్య,దాగం పోషయ్య, ఐ ఎన్ టి యు సి నాయకులు పుప్పాల అనిల్,పొట్లపల్లి రెడ్డి, తాండూరు మండలం యూత్ వైస్ ప్రెసిడెంట్ దుర్గం రామకృష్ణ,కాంగ్రెస్ నాయకులు చిట్ల రమేష్,పుప్పాల రమేష్,జాడి శంకర్,ఆయిలీ శంకర్,వరిమళ్ల తిరుపతి,మైదాం పెంటయ్య, బామ్మల్లపెల్లి సంతోష్,ఎముర్ల అభిరామ్, దుర్గం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఊర చెరువు పూడికతీత పనులకు శంకుస్థాపన



**హనుమకొండ ప్రతినిధి మే 29 (జనం సాక్షి) :**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ హనుమకొండ నగరంలోని గోపాలపూర్ ఊర చెరువులో సుమారు రూ.1 కోటి అంచనా వ్యయంతో చేపట్టనున్న పూడికతీత పనులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్థానిక శాసన సభ్యులు కె.ఆర్. నాగరాజు హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయిలతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ చెరువుల పునరుద్ధరణ ద్వారా భూగర్భ జలాల మట్టం పెరగడంతో పాటు చెరువుల నిల్వ సామర్థ్యం కూడా మెరుగుపడుతుందని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో గోపాలపూర్ పరిసర ప్రాంతాల్లో తరచూ ఎదురయ్యే వరద ముంపు సమస్యలను తగ్గించడంలో ఈ పూడికతీత పనులు కీలకంగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల విజయవంతానికి ప్రజల సహకారం అవసరమని, చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రజా పాలన ప్రగతి - ప్రణాళిక



**నెన్నెల్, మే 29( జనం సాక్షి )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నెన్నెల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహిళా సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 36 మహిళా సంఘాల గ్రూపులకు బ్యాంక్ లింకేజ్ ద్వారా రూ.5 కోట్ల 34 లక్షల రుణాల చెక్కులు పంపిణీ చేశారు. అలాగే నెన్నెల్ మహిళా ఉత్పత్తిదారుల సంఘాలకు అటుకుల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం రూ.31 లక్షల 50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. పశుగ్రాసం పెంపకం, షాప్ కట్టర్లు పెరటి కోళ్ల పెంపకం కోసం మరో రూ.5 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఇబ్రహీం, మండల ప్రాజెక్టు మేనేజర్ త్రయంబకేశ్వర్, మండల ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ వెంకట రాజయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మహిళా సంఘాల మండల అధ్యక్షురాలు ఎస్కురి అమృత, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఇతరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలని రాస్తారోకో



**తాండూర్, మే 29( జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా :తాండూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఐబీ కేంద్రం వద్ద బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గంలో ఐదు మండలాల్లో జూనియర్ కళాశాలలు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గత సంవత్సరం హంగు ఆర్భాటాలతో జూనియర్ కళాశాల మంజూరు చేసినట్లు హడావుడి చేసినా నేటి వరకు తరగతులు ప్రారంభం చేయలేదని ఆరోపించారు,ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు సూర్య(చింటూ), బెల్లంపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి బుద్ధర్తి సుమంత్, రాకేష్, రిజవాన్, వెంకటేష్, చోదన్, సారయ్య, ప్రశాంత్, సాయి, అక్రమ్, జుబైర్, సాహెల్, జాడి పొశం, ముబీన్, రమేష్, హర్ష వర్ధన్, సాయి ప్రసాద్, గంధం క్రిష్ణ, కుమార్, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు

## ఏరియా ఆసుపత్రిని సందర్శించిన సిఎంఓ




**రామకృష్ణాపూర్, మే 29 (జనంసాక్షి):** మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రిని సీఎంవో డా. కిరణ్ రాజ్ శుక్రవారం సందర్శించారు. కార్మికులకు అందిస్తున్న వైద్యంపై డివైసిఎంఓ మధు కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులకు వైద్యం అందించడానికి అవసరమైన సౌకర్యాలను యాజమాన్యం కల్పిస్తుంది అన్నారు. అలాగే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే రామగుండంలో గుండెకు సంబంధించిన వైద్య సేవలను అందుబాటులోకి తెస్తున్నామని సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గని విస్తరణకు భూమి పరిశీలన



**రామకృష్ణాపూర్, మే 29 (జనంసాక్షి):** మందమర్రి ఏరియాలో ప్రతిపాదిత రామకృష్ణాపూర్ ఉపరితల గని విస్తరణకు సంబంధించి సేకరించాల్సిన అటవీ భూమికి బదులుగా చేపట్టనున్న పరిహార అటవీ పెంపకానికి అనుకూల భూమిని అటవీ శాఖ, సింగరేణి అధికారులు సంయుక్తంగా పరిశీలించారు. డీఎఫ్‌వో రాహుల్ కిషన్ జాదవ్, ఐఎఫ్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరిశీలనలో శ్రీరాంపూర్ ఏరియాలోని ఉపరితల గని డంప్ యార్డ్ కోసం సింగపూర్ గ్రామంలో సింగరేణి సంస్థ సేకరించిన భూమిని పరిశీలించారు. భూమి విస్తీర్ణం, భౌగోళిక పరిస్థితులు, మట్టిగుణాలు, నీటి లభ్యత, రవాణా సౌకర్యాలు, భవిష్యత్ అటవీ అభివృద్ధి అవకాశాలపై అధికారులు సమగ్రంగా అధ్యయనం చేశారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, సంబంధిత అధికారులు అటవీ శాఖ బృందానికి అవసరమైన వివరాలు అందించారు. అనంతరం అటవీ శాఖ అధికారులు భూమి అనుకూలతపై తమ సాంకేతిక అభిప్రాయాలను వెల్లడించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, పర్యావరణ నిబంధనలు పాటిస్తూ తదుపరి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. గనుల విస్తరణతో పాటు పర్యావరణ పరిరక్షణకు సింగరేణి సంస్థ సమాన ప్రాధాన్యం ఇస్తోందని అధికారులు తెలిపారు. అన్ని చట్టపరమైన అనుమతులు పొందిన అనంతరం మాత్రమే పనులు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటూజీఎం ప్రసాద్, డీజీఎం దేశాయ్, ఓసీ మేనేజర్ పంకజ్, ఫారెస్ట్ అధికారి నవీన్, ఎస్టేట్ ఆఫీసర్ నవనీత్, జూనియర్ సర్వే ఆఫీసర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిషేధించిన పురుగు మందులు అమ్మితే పీడీ యాక్ట్

### నకిలీ విత్తనాలు అమ్మితే కటిన చర్యలు సీడ్ షాపు యజమానులకు మాస్ వార్నింగ్ ఉంచిన సిఐ పులి రమేష్



**జనం సాక్షి ఎల్కతుర్తి** ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో గల శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ మండల కేంద్రంలోని శ్రీరామకృష్ణ ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ మరియు శ్రీ రాజరాజేశ్వర ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ షాపుల పై మండల వ్యవసాయ అధికారి ఎం.రాజ్ కుమార్ తో పాటు ఎల్కతుర్తి సర్కిల్ సి ఐ పులి రమేష్ ,ఎస్సై ఇ.నరసింహరావు మరియు వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. పున్నంచందర్ తో కలిసి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందనీ మీడియాకు వివరించారు .ఈ నేపథ్యంలో భాగంగా విత్తన షాపుల యజమానులతో అధికారులు మాట్లాడుతూ ఎవరైనా నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు చేపట్టి పీడీ ఆక్ట్ కేసులను నమోదు చేస్తామని అన్నారు ప్రభుత్వం నిషేధించిన బి.టీ 3 విత్తనాలు,పురుగుమందులు అమ్మిన కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని ఈ సందర్భంగా అన్నారు వ్యాపారులు విత్తన చట్టంలోని నియమా నిబంధనలను పాటిస్తూ నాణ్యత కలిగిన విత్తనాలు మాత్రమే రైతులకు అమ్మాలని సూచించడం జరిగిందనీ అలాగే ఎరువులను కూడా అధిక ధరలకు అమ్మ వద్దని విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసిన రైతులకి విధిగా రసీదులు ఇవ్వాలని సూచించారు. బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్స్, స్టాక్ బోర్డులని విధిగా ఎప్పటికప్పుడు నిర్వహించాలనిషాపు యజమానులతో అధికారులు తెలిపారు

## తాటి వనాన్ని దగ్ధం చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

### మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్



**చెన్నారావుపేట, మే 29 ( జనం సాక్షి):** మండలంలోని లింగగిరి గ్రామంలో తాటి చెట్లను దగ్ధం చేసిన కడగండ్ల పెద్ద యాకయ్య పై కేసు నమోదు చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని లింగగిరి గ్రామంలో దగ్ధమైన తాటి వనాన్ని పరిశీలించారు.తాటి వనాన్ని యాకయ్య అనే వ్యక్తి తగులబెట్టడంతో సుమారు 20 తాటి చెట్లు పూర్తిగా కాలిపోయా యని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యా ప్తంగా గౌడ కులస్తులకు జీవ నాదారమైన తాటి, ఈత చెట్లను కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపా రులు, భూస్వాములు ఇష్టా రీతిన నరికి వేయడం దగ్ధం చేయ డం చేస్తున్నారని ఆరోపిం చారు.నిజామాబాద్ జిల్లా బీంగల్ మండలం ముజుకూరు గ్రామంలో వెయ్యి ఈత చెట్లను జేసీబీ సహా యంతో ఓజ్జమ్ భూమేష్ తొల గించాడన్నారు.హన్మకొండ జిల్లా కమలాపురం మండల కేంద్రంలో 1000, శనిగరంలో 200, గునిపర్తిలో 800 తాటి ఈత చెట్లు అగ్నికి ఆహుతయ్యాయ న్నారు.లింగగిరిలో యాకయ్య కావాలనే తాటి చెట్లకు నిప్పంటిం చించడం జరిగిందన్నారు. సొంత భూమిలో ఉన్న తాటి,ఈత చెట్ల ను నరకాలంంటే ఎక్సైజ్, రెవెన్యూ అధికారుల అనుమతి అవసరం అని అలాంటిది ఎవరి అనుమతి లేకుండా 20 తాటి చెట్లను యాకయ్య దగ్ధం చేయడం దారుణమైన చర్య అని అన్నారు.ఈ ప్రమాదం కారణంగా వాటి మీద ఆధారపడి బతుకుతున్న గౌడ కులస్థులు తమ జీవనోపాధిని కోల్పోయారన్నారు.ఈ విషయమై ఇప్పటికే స్థానిక పోలీసులకు, ఎక్సైజ్ శాఖ అధికారులకు రాతపూ ర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ, పోలీస్ అధికారులు వెంటనే స్పందించి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని నష్ట పోయిన గీత కాత్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ చెన్నారావుపేట మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, లింగగిరి గౌడ సంఘం అధ్యక్షులు పులి రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు బూర్గు శ్రీనివాస్, అమీనాబాద్ గౌడ సంఘం అధ్యక్షులు అంబాల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు బూడిద చిన్న వెంకటేశ్వర్లు గౌడ్, పూజరి శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్లు గంగపురపు వెంకన్న, పులి అశోక్ గౌడ్, పరకాల రాజన్న గౌడ్, సట్ల నవీన్ గౌడ్,గట్టు వెంకటేశ్వర్లు గౌడ్,సప్పిడి సాగర్ గౌడ్,గట్టు ఎల్లాగౌడ్,పులి శోభన్ గౌడ్,మంద అఖిల్ గౌడ్,పులి సుమన్ గౌడ్,విలాసారాపు ఎల్లా గౌడ్,గంగాపురపు రాంబాబు గౌడ్,బొల్లెపెల్లి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్య వైశ్య మహాసబ ఉపాధ్యక్షులుగా గౌరీశంకర్

## నియామక పత్రం అందజేసిన అధ్యక్షులు లక్ష్మీ నారాయణ



తొర్రూరు ,మే 29 (జనం సాక్షి):తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణానికి చెందిన ప్రొద్దుటూరి .గౌరీ శంకర్ ను రాష్ట్ర అధ్యక్షులు అమరవాది.లక్ష్మీనారాయణ , హైదరాబాద్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేసినారు. అమరవాది లక్ష్మీనారాయణ కు చేదోడు వాదోడుగా అతను చేసే కార్యక్రమాలలో ముందుండి ఉమ్మడి వరంగల్ జిల్లాలో తనకంటూ ప్రత్యేకతను చాటుకుని ఆర్యవైశ్య సంఘంలో వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలలో ముందుండి పాల్గొనే వ్యక్తి ప్రొద్దుటూరి. గౌరీ శంకర్. గౌరీ శంకర్ గతంలోరాష్ట్రఉపాధ్యక్షులుగా ఈసారి రెండవసారిగా నియామక పత్రం అందుకోవడం ఆర్యవైశ్య ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నారు. ఆర్యవైశ్యులకు ఏ సహాయ సహకారాలు అందించుటలో ముందుండే గౌరీ శంకర్ ఎన్నో ఉన్నత శిఖరాలకు అందుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్యవైశ్య సోదరులు ఆశిస్తున్నారు.

# శిశు బాల్య వికాసం చిన్న పిల్లల అభివృద్ధి పై అవగాహన

## ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ



**చెన్నారావుపేట, మే 29( జనం సాక్షి):** శిశు బాల్య వికాసం చిన్న పిల్లల అభివృద్ధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శిశు బాల్య వికాసం చిన్నపిల్లల అభివృద్ధిపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ వెయ్యి రోజుల ప్రణాళికలో భాగంగా చిన్న పిల్లల శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధి అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అనంతరం పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట ఎంపీడీవో వెంకట సాయి శివానంద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ, ఐసిడిఎస్ సూపర్వైజర్ వాసంతి, సిహెచ్ఓ భద్రయ్య, సీసీ మాణిక్యం, అంగన్వాడి టీచర్లు, మహిళా సమాఖ్య బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్‌ల చేక్ పవర్‌ను కోనసాగించాలని ఐటి మంత్రికి వినతి

## రాష్ట్ర ఉపసర్పంచ్‌ల వర్కింగ్ ప్రెసిడెంట్ కటకం స్వప్న నరేష్



**మహదేవపూర్: మే 29 (జనంసాక్షి)** ఉపసర్పంచ్‌ల చేక్ పవర్‌ను కోనసాగించాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీనుబాబు కు రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ఐటీ ఉపసర్పంచ్‌ల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్కకం సప్న వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా. శుక్రవారం ఐటి పరిశ్రమలశాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మర్యాద పూర్వకంగా కలిసి ముందస్తు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్రంలోని ఉపసర్పంచ్‌ల పలు అంశాలపై మంత్రి శ్రీధర్ బాబు దృష్టి తీసుకవేల్లి ఉపసర్పంచ్ లకు చెక్ పవర్ ని తప్పకుండా కొనసాగించాలిని గౌరవ వేతనం పెంచుతూ ఉపసర్పంచ్ లకు ప్రత్యేక ఛాంబర్‌ని ఏర్పాటు చేయాలనితెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్ ల వర్కింగ్ ప్రెసిడెంట్ కటకం స్వప్న నరేష్ ఐటి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ మండల ఉపసర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు శ్రీజ సంతోష్. కుదురుపల్లి ఉప సర్పంచ్ రవి.ఉపసర్పంచ్ లు నాయకులు కార్యవర్గ సభ్యులు పలు మండలాల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సంబంధిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళల సాధికారికాతే లక్ష్యం

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



ఆత్మకూరు, మే 29 (జనం సాక్షి): ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ గ్రామంలో శుక్రవారం అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అగ్రంపహాడ్ గ్రామంలో మహిళా శక్తి వారోత్సవాల సందర్భంగా అంగన్వాడి భవనాన్ని హనుమకొండ జిల్లా అధ్యక్షులు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అంగన్వాడీలని,గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, బాలల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల విద్యాభివృద్ధికి, గర్భిణీలు బాలింతల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో కీలకమని తెలిపారు. ప్రీ ప్రైమరీ స్కూల్ లు ఏర్పాటు చేయబోతున్నామని, డైట్ చార్జెస్ పెంపు, అత్యాధునిక విద్యా ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.మహిళల సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.పిల్లలకు పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలు అందించే దిశగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రేవూరి జలంధర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ముద్దం సాంబయ్య, ఆత్మకూర్ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు, మాజీ అధ్యక్షులు కమలాపురం రమేష్, యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, పరికరాల వాసు, అలువాల రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామాలుగా గ్రామపంచాయతీలను తీర్చిదిద్దాలి

- కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో సెగ్రిగేషన్ షెడ్, డంపింగ్ యార్డు పరిశీలించిన జిల్లా కలెక్టర్
- డంపింగ్ నిర్వహణ, వ్యర్థాల సెగ్రిగేషన్ సమర్థవంతంగా ఉండాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**కమలాపూర్, మే 29 (జనం సాక్షి) :-** జిల్లాలో ప్రతి మండలంలో కనీసం మూడు నుండి ఐదు గ్రామపంచాయతీలను ఆదర్శ గ్రామపంచాయతీలుగా అభివృద్ధి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమలాపూర్ మండలం శనిగరం గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న సెగ్రిగేషన్ షెడ్, డంపింగ్ యార్డును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో వ్యర్థాల నిర్వహణ, చెత్త వేరు చేసే విధానం, కంపోస్టు తయారీ ప్రక్రియ తదితర అంశాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కంపోస్టు ఎరువును ఏ విధంగా తయారు చేస్తున్నారని, దానిని ఎక్కడ వినియోగిస్తున్నారని కలెక్టర్ ప్రశ్నించారు. అదేవిధంగా ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థ పదార్థాలను ఎక్కడ విక్రయిస్తున్నారని, వాటి విక్రయం ద్వారా గ్రామపంచాయతీకి ఎంత ఆదాయం సమకూరుతోందని పంచాయతీ కార్యదర్శి ప్రవల్లిక, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్‌లను అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. డంపింగ్ యార్డుల నిర్వహణ పరిశుభ్రంగా, పద్ధతిగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రతి మండలంలో కనీసం మూడు నుండి ఐదు గ్రామపంచాయతీలను మోడల్ గ్రామపంచాయతీలుగా ఎంపిక చేసి అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి వచ్చే నెల 15వ తేదీలోగా నివేదిక సమర్పించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్తపల్లి రాజు, డిఆర్డిఓ మేన శ్రీను, ఎంపీడీవో బాబు, తహసీల్దార్ సురేష్ కుమార్, ఇతర అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతీ ఒక్కరూ కాపాడుకోవాలి: డీఎస్పీ జీవన్ రెడ్డి




**ఆదిలాబాద్ ప్రతినిది,(జనంసాక్షి);** సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతీ ఒక్కరూ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని డీఎస్పీ జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపంలో నృత్య భూమి నాట్య కళాక్షేత్రం కూచిపూడి వారి వేసవి శిక్షణ కేంద్రం ముగింపు వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డిఎస్పి జీవన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.చదువుతోపాటు క్రీడలు సాంస్కృతిక రంగాల్లో రాణించాలన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రమశిక్షణ సాంప్రదాయ విలువలను నేర్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత,శిక్షకురాలు స్వప్న, డైరెక్టర్ విజయ్ కుమార్, జిల్లా గిరిజన క్రీడల అధికారి కోరేడ్డి పార్థసారథి, సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ ఖత్రి, కార్యనిర్వాహక కార్యదర్శి కందుల రవీందర్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట శివకేశవాలయంలో ప్రేమ వివాహం

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చొరవతో ప్రేమ జంట కత సుఖాంతం



**భీమిని మే 30 (జనం సాక్షి) న్యూస్** భీమిని మండలంలోని జగ్గయ్యపేట శివ కేశవాలయంలో శుక్రవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోనగిరి నిరంజన్ గుప్తా మాజీ ఎంపీటీసీ ముత్యం సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రేమ వివాహం నిర్వహించారు. వివరాల్లోకి వెళితే భీమిని మండలం కేసులాపూర్ గ్రామానికి ముత్తినేని శ్రావణ్ కుమార్ తాండూర్ మండలం అచలాపూర్ గ్రామానికి చెందిన కౌటం పూజిత గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు తల్లిదండ్రులు ఒప్పుకుంటారో లేదో అని ఇరువురు గత 15 రోజుల క్రితం ఎక్కడైనా గుళ్లో పెళ్లి చేసుకుందామని వెళ్లారు ఈ విషయం పిల్ల తల్లిదండ్రులకు తెలవడంతో . పిల్లవాని తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ పిల్లవాణ్ణి కి ఫోన్ చేసి రప్పించి వివాహం చేస్తారా లేక పోతే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయమంటారా అని అడగడంతో పిల్లవాని తల్లిదండ్రులు పెళ్లి చేయడానికి మాకు ఏమి అభ్యంతరం లేదని తెలపడంతో ప్రేమ జంటను ఇంటికి రప్పించి పెద్దమనుషుల సమక్షంలో వివాహాన్ని అంగరంగ వైభవం జరిపించారు. ప్రేమ వివాహం జరిపించడంలో మాజీ ఎంపీటీసీ సుదర్శన్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్ణయం గుప్తా చొరవ చూపడంతో పెళ్లితో ప్రేమ జంట కథ సుఖాంతమైంది ఈ కార్యక్రమంలో కేసులాపూర్ మాజీ సర్పంచ్ ముసుకు సురేష్ భీమిని సర్పంచ్ బండి శ్రీకాంత్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ ఓం ప్రకాష్ గుప్తా చిలువేరు భాస్కర్ ముత్యం రాజశేఖర్ ముత్యం కృష్ణమూర్తి గౌడ్ ముత్యం పురుషోత్తం గౌడ్ పిల్లవాని బంధువులు ఉన్నారు

# ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే సహించేది లేదు

## డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి హెచ్చరిక



**రామకృష్ణాపూర్, మే 29 (జనంసాక్షి):** చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసే కుట్రలు చేస్తూ కార్మికులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం పై మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి రామకృష్ణాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి రాజేష్ మండిపడ్డారు . స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణి జిఎం కార్యాలయం, సింగరేణి భవన్, రైలు పట్టాలు కోయడం లాంటి వాటికి కార్యకర్తలను కార్మికులను రెచ్చగొడుతూ ఉసిగొలుపుతున్న బాల్క సుమన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల కష్టాలను పరిష్కరించడానికి ముందుకు రావలసిన బాల్క సుమన్ ప్రభుత్వ ఆస్తులను నష్టపరిచే విధంగా చూస్తే రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని పలికారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పల్లె శ్రీదేవి, శిరీష, నాయకులు రమేష్, సత్యనారాయణ, సత్యపాల్, శ్రీనివాస్, ప్రకాష్, సురేందర్, రాజ్ కుమార్, పుష్ప, దీప, సృజన పాల్గొన్నారు.

# భీమ్ ఆశయాల సాధనే లక్ష్యం

- రౌటా సంకెపల్లి గ్రామంలో నిర్వహించిన కొమరం భీమ్ జల్ జంగల్ జమీన్ స్ఫూర్తి.
- గ్రామోత్సవం-2026 లో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా.



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 29(జనంసాక్షి ):** కొమరం భీమ్ త్యాగం దేశానికి స్ఫూర్తి అని,వారి ఆశయాలతో యువత ముందుకు సాగాలనీ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపు నిచ్చారు. శుక్రవారం కొమరం భాయ్ ఆసిఫాబాద్ జిల్లా రౌట సంకెపల్లి గ్రామంలో నిర్వహించిన కొమరం భీమ్ జల్ జంగల్ జమీన్ స్ఫూర్తి గ్రామోత్సవం 2026 కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, రౌట సంకెపల్లి కేవలం ఒక గ్రామం మాత్రమే కాదని, ఆదివాసీ సమాజ వీరత్వం, త్యాగం, ఆత్మగౌరవం, సంస్కృతికి ప్రతీకగా నిలిచే పవిత్ర స్థలమని పేర్కొన్నారు. అమర వీరుడు కొమరం భీమ్ ఇచ్చిన జల్ జంగల్ జమీన్ నినాదం కేవలం మూడు పదాలు కాదని, ప్రకృతి మనిషి సహజీవనానికి ప్రతీక అని గవర్నర్ అన్నారు. ప్రకృతిని కాపాడే సమాజాన్ని ప్రకృతి కూడా కాపాడుతుందని పేర్కొన్నారు. కొమరం భీమ్ తన హక్కులు, ఆత్మగౌరవం కోసం గొప్ప సైన్యం లేకపోయినా ధైర్యసాహసాలతో పోరాడారని, ఆయన త్యాగం దేశ ఆత్మగౌరవానికి చిరస్మరణీయ ఉదాహరణగా నిలిచిందన్నారు. ఆదివాసీ మహానేతల ఆలోచనలు, ఆదర్శాలను యువతకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గవర్నర్ పేర్కొన్నారు. గ్రామోత్సవం ద్వారా గ్రామీణాభివృద్ధి, సంప్రదాయ విద్య, ఆరోగ్యం, సామాజిక చైతన్యానికి ప్రాధాన్యం కల్పించడం అభినందనీయమన్నారు. మహిళల సాధికారత లేకుండా సమాజం అభివృద్ధి సాధ్యం కాదని గవర్నర్ స్పష్టం చేశారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించి, విద్య, గౌరవం, స్వావలంబన దిశగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. దేశం వేగంగా అభివృద్ధి దిశగా పయనిస్తున్నప్పటికీ యువత తమ మూలాలను, సంస్కృతిని మరవకూడదని గవర్నర్ సూచించారు. క్రమశిక్షణ, కఠోర శ్రమ, సమాజ సేవ భావన ద్వారానే విజయాన్ని సాధించవచ్చన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరేలా కృషి చేస్తున్నప్పటికీ, సమాజ భాగస్వామ్యం కూడా అంతే ముఖ్యమని గవర్నర్ పేర్కొన్నారు. రౌటా సంకెపల్లి గ్రామం భవిష్యత్తులో ఆదర్శ ఆదివాసీ అభివృద్ధి, సామాజిక చైతన్యానికి కేంద్రంగా నిలుస్తుందనే విశ్వాసాన్ని గవర్నర్ వ్యక్తం చేశారు. గ్రామోత్సవం నిర్వహించిన నిర్వాహక కమిటీ సభ్యులను, సామాజిక సేవకులను గవర్నర్ అభినందించారు. ప్రకృతిని పరిరక్షిస్తూ, సంస్కృతిని కాపాడుతూ, సమానాభివృద్ధి కలిగిన సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తదుపరి మాజీ గవర్బర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ ఆత్మ గౌరవ పోరాటానికి పునాది వేసిన పోరాట యోధుడు కొమరం భీమ్ అని పేర్కొన్నారు. వారి స్ఫూర్తి తో నిర్వహిస్తున్న ఈ కార్యమానికి రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా రావడం సంతోషకరంగా ఉందన్నారు. భీమ్ జల్ జంగల్ జమీన్ అనే నినాదం తో ఆదివాసీ గిరిజనుల హక్కుల కోసం నిజాం నిరంకుశ పాలన పై పోరాటం చేశారన్నారు. గవర్నర్ గిరిజన కుటుంబాలకు సౌర విద్యుత్తు పలకాలను పంపిణీ చేశారు. అంతకుముందు గవర్నర్ కొమరం భాయ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొమరం భీమ్ కాంస్య విగ్రహ ప్రతిష్టాపనకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్,ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, కాటేపల్లి వెంకటరమణ, వెడ్మ బొజ్జు పటేల్, పాల్వాయి హరీష్ బాబు, కలెక్టర్ కె. హరిత, ఎస్పీ నితికా పంత్, నిర్వాహకులు రాయపూడి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి



**ఆదిలాబాద్ టౌన్ (జనం సాక్షి)** పట్టణంలోని శ్రీ రాం కాలనీకి చెందిన బీ.ఆర్.ఎస్ యువ నాయకులు అందుగుల రాజేందర్ తండ్రి అందుగుల భూమన్న ఇటీవల తనువు చాలించారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి జోగురామన్న శుక్రవారం వారి స్వగృహానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి...భూమన్న ఆయన వెంట సాయిని రవికుమార్, కొమ్ము కృష్ణ, అలాల్ అజయ్ తదితరులు ఉన్నారు.

# మహిళా సంఘాలకు రుణాల చెక్కుల పంపిణీ



**తాండూర్, మే 29( జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజవర్గం తాండూర్ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం డ్వాక్రా సంఘాల మహిళలకు రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఎంపీడీవో శ్రీనివాస్, వెలుగు ఏపీఎం శ్యామల, సర్పంచులు తిరుపతి, సురేష్, రవికుమార్ లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న ఈ రుణాలను మహిళలు సక్రమంగా సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని సూచించారు.

# భారతదేశంలోని ఏకైక ప్లాటినం-సర్టిఫైడ్ ఈసియంఓ సెంటర్‌గా యశోద హాస్పిటల్స్

## యశోద హాస్పిటల్ డాక్టర్ సిద్ధార్థ్



**మంచిర్యాల ప్రతినిధి మే 29 జనం సాక్షి** ఈఎల్ఎస్ఓ-సర్టిఫైడ్ ఈసియంఓ ఎక్సలెన్స్‌ను పప్రంచ స్థాయి మార్చిడి కార్యక్రమాలు , అధునాతన ఎయిర్ అంబులెన్స్ సౌకర్యం యశోద హాస్పిటల్ లో లభ్యమవుతున్నాయని , భారతదేశంలోని ఏకైక ప్లాటినం- సర్టిఫైడ్ ఈసియంఓ సెంటర్ గా యశోద హాస్పిటల్స్ నిలిచిందని యశోద హాస్పిటల్ డాక్టర్ సిద్ధార్థ్ పేర్కొన్నారు .మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నార్త్ ఇన్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ..యశోద హాస్పిటల్ భారతదేశంలో పపంచవ్యాప్తంగా పోల్చదగిన వైద్య సేవలను అందించగలుగుతున్నామని తెలిపారు . అత్యంత తీవ్రమైన అనారోగ్యం కలిగిన పేషేంట్లకు సకాలంలో అంతర్జాతీయంగా బెంచ్మార్క్ చేయబడిన సంరక్షణ లభించేలా చూడటం మా లక్ష్యం అని పేర్కొన్నారు జులూా ప్లాటినం గుర్తింపు ఏపేంట్ యొక్క భద్రత, క్లినికల్ ఎక్సలెన్స్ మరియు అత్యున్నత అంతర్జాతీయ సమ్ర రాణాలకు కట్టుబడ ఉండటంపై మా నిరంతర దృష్టికి నిదర్శనం. జుజమీూ అనేది ఆధునిక వైద్యంలో అత్యంత సంక్లిష్టమైన లైవ్-సపోర్ట్ థెరపీలలో ఒకటి, మరియు ఈ గౌరవం మా ప్రోటోకాల్లు, ఫలితాలు, మల్టీడిసిప్లేనరీటిమ్వర్క్ మరియు నిరంతర శిక్షణ మా వైద్య సేవలకు నిదర్శనం అని తెలిపారు . యశోద హాస్పిటల్స్ క్రిట్రి కల్ కేర్, జుజమీూ, ట్రాన్స్ ప్లాంట్ మెడిసిస్ మరియు క్రిట్రి రీకల్ కేర్ ట్రాన్స్ పోర్టో ఎక్సలెన్స్ ను పునర్నిర్వచించడం కొనసాగిస్తోంది, అధునాతన ఆరోగ్య సంరక్షణలో దాని అగ్రామమిగా నిలిచిందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాలకుర్తి నవీన్ కుమార్ యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ అసిస్టెంట్ మేనేజర్ పాల్గొన్నారు.

# బడి బస్సులు భద్రమేనా?

మించకూడదు. ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్ తప్పనిసరి. వాహనంలో విద్యార్థుల వివరాలు పట్టిక సహా ఉంచాలి. బస్సును 15 ఏళ్లు మించి నడపరాదు వంటి తదితర నిబంధనలున్నాయి. అయితే జిల్లాలో మాత్రం కండీషన్స్ లేని బస్సుల్లో విద్యార్థులను తరలిస్తున్నారు. గతంలో ప్రమాదాలు సైతం చోటు చేసుకున్నాయి. ప్రమాదాలు జరగకముందే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తనిఖీలు చేయించాల్సి ఉంది. బస్సులకు పవర్ స్టీరింగ్, డాష్ ప్యానెల్ బోర్డులో ఎడమ, కుడి ఇండికేటర్లు తప్పనిసరిగా ఉండాలి. బ్రేకుల లోపం తెలిపే ఎరుపు ఇండికేటర్ ఉండాలి. ఫ్యూయల్ గేజ్, స్పీడ్ మీటర్, డ్రైవర్ సీట్ దగ్గర ఎయిర్ హ్యాండ్ బ్రేక్ ఉండాలి. వెనుక దారి కనిపించేలా అద్దం, బస్సులో కూర్చున్న విద్యార్థుల కదలికలు కనిపించేలా ఇంటర్నల్ అద్దం, విద్యార్థులు ఎక్కడం, దిగడం కనిపించేలా క్రాస్ వ్యూ అద్దాలు తప్పనిసరిగా అమర్చుకోవాలి. అత్యవసర సమయంలో తలుపు అద్దం పగలగొట్టేందుకు సుత్తి, తలుపులకు సురక్షితమైన లాకింగ్ వ్యవస్థ ఉండాలి. బస్సు డ్రైవర్ వయసు 60 ఏళ్లకు మించి ఉండొద్దు. అతడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి. బస్సు సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించుకోకూడదు. ప్రతీ బస్సులో ప్రథమ చికిత్స కిట్టు తప్పనిసరిగా ఉండాలి.

**ప్రథమ చికిత్స డబ్బాలో కానరాని పరికరాలు..**

విద్యాసంస్థల బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఏర్పాటు చేస్తున్నప్పటికీ అందులో ప్రథమ చికిత్సకు సంబంధించి ఎలాంటి పరికరాలు ఉండటం లేదని తెలుస్తోంది. ఫస్ట్ ఎయిడ్ బాక్సుల్లో తప్పనిసరిగా కాటన్, అయోడిన్, స్పిరిట్ బాటిల్, బ్యాండేజ్ ఉండాలనే నిబంధన ఉంది. బస్సుల్లో తదితర వస్తువులు ఉన్నప్పటికీ అవి కాలం చెల్లి ఉండటం గమనార్హం. చిన్నచిన్న ప్రమాదాలు జరిగినప్పుడు విద్యార్థులకు ప్రథమ చికిత్స అందించేందుకు ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఉపయోగపడతాయి. వీటితో పాటు విద్యార్థులు బ్యాగులు పెట్టుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు ఉండాలి. డ్రైవరుకు సంబంధించిన పూర్తి వివరాలు, ఫోటో పేరు, సెల్ నంబర్ విధిగా ప్రదర్శించాలనే నిబంధన ఉంది.

**పట్టించుకోని డ్రైవర్ల మెడికల్ సర్టిఫికెట్లు..**

పాఠశాల బస్సుల్లో పనిచేసే డ్రైవర్లకు రెండు సంవత్సరాలకు ఒకసారి వైద్య చికిత్సలు చేయించి మెడికల్ సర్టిఫికెట్ అందుబాటులో ఉంచాలి. కానీ ఈ విషయమై యాజమాన్యాలు దృష్టి సారించడంలేదని సమాచారం. డ్రైవర్ పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు యాజమాన్యాలు ధ్రువీకరించుకోవాల్సిన అవసరం ఉంటుంది. అలాగే హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి ఐదు సంవత్సరాల అనుభవం ఉన్న వారినే డ్రైవర్లుగా నియమించుకోవాలనే నిబంధన కూడా ఉంది.

## రైతులు ఆందోళన చేస్తే కేసులు పెట్టి వేధిస్తారా?

తర్వాత కూడా కాంటాకు నోచుకోకుండా కవర్లు కప్పుకుని ఉంటున్నడని ఆయన వివరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, మంథని ఎమ్మెల్యే కళ్లు తెరువాలని డిమాండ్ చేశారు. మంథని ఎమ్మెల్యే స్వయనా రైతు కాకపోవడం, ఆ కుటుంబానికి ఈ ప్రాంతానికి ఎలాంటి సంబంధం లేకపోవడంతో రైతులను, ప్రజలను పట్టించుకోవడం లేదని, దుద్దిళ్ల కుటుంబానికి ఈ ప్రాంత ప్రజలతో కేవలం ఓట్ల సంబంధం మాత్రమే ఉండటం మూలంగా ఈ దుస్థితి నెలకొందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందని మాట్లాడుతున్నారని,ఇదే గుమ్మళ్లపల్లి గ్రామంలో మూడు వేల ఎకరాలకు రైతుబందు ఇచ్చి ఆదుకున్నమని ఆయన గుర్తు చేశారు. తాము ఏనాడు రాజకీయం చేయలేదని, రెండున్నర ఏండ్ల తర్వాత పని చేయకుండా ప్రజల పక్షాన ఆలోచన చేయకుండ మానీఫెస్టో రాసి మమ్మల్ని దోషులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు.

**అతిత్వరలో జైలు భరోకు శ్రీకారం చుడుతాం...**

కాటారం సబ్ డివిజన్ పోలీసులు అతిగా చేస్తున్నారని అతిత్వరలో జైలుభరో కార్యక్రమానికి శ్రీకారం చుడుతామని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హెచ్చరించారు. మంథనిలో మొదలు అయితది అనుకున్నాం కానీ కాటారంలో మొదలుపెడుతామన్నారు. రైతుల కోసం పోరాటం చేసిన బీఆర్ఎస్ నాయకులపై మీరు కేసులు పెట్టించి చిత్ర హింసలకు గురి చేస్తా ఉన్నరన్నారు. ఖబర్ధార్ కాటారం పోలీసులు ... ఎంతమంది మీద కేసులు పెట్టుకుంటరో పెట్టుకోండని అన్నారు. అతి త్వరలో కాటారం పోలీస్‌స్టేషన్‌కు బీఆర్ఎస్ పార్టీ నాయకులంతా వస్తం ఎంతమందిపై కేసులు పెట్టి ఏ జైలుకు పంపిస్తరో పంపించడని అన్నారు. ప్రతిపక్షంగా ప్రజల పక్షాన మాట్లాడుతుంటే మా నాయకులపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురిచేస్తున్న పోలీసుల చిట్టా రాసిపెడుతున్నామని, ప్రతి పేరును పింక్‌బుక్‌లో రాసుకుని మా ప్రభుత్వం రాగానే అమలు చేస్తమని ఆయన హెచ్చరించారు.

## గంజాయి మత్తులో వ్యక్తి హల్‌చల్

కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోళ్ల ఫారం యజమానికి రాజకీయ పలుకుబడి ఉండటంతోనే ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వస్తాదు పలుకుతూ అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ఇకపై గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా సంబంధిత వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పోలీసులను కోరుతున్నారు.

## ఘనంగా మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు



**స్టేషన్ ఘన్పూర్, మే 29 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేయించి మున్సిపల్ చైర్మన్ వినయ్ కి శాలువతో సన్మానిం చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ రాధా కృష్ణ, ప్రజా ప్రతినిధులు,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి , మే 29 (జనంసాక్షి) :** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట, నమ్నూర్ లలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఎస్.ఆర్.ఎం., గాయత్రి రైస్ మిల్లులను సందర్శించి ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం దాదాపు 1 లక్ష 60 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలిపారు. హమాలీల సమస్యను అధిగమించేందుకు స్థానికంగా హమాలీలను తీసుకొని ధాన్యం ఎగుమతి, దిగుమతులను వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెద్దపల్లి, కరీంనగర్ లలో హమాలీలతో కలిపి 2 గోదాములను ఇచ్చారని, అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలగకుండా ధాన్యం నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈసారి ధాన్యం తరలించేందుకు ట్రాక్టర్లను సైతం వినియోగించుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దాదాపు 10 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంటను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం లక్షెట్టిపేట మండల కేంద్రంలోని జై యోగేశ్వర రైస్ మిల్ ను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించి ధాన్యం దిగుమతి, సి.ఎం.ఆర్. ప్రక్రియను పరిశీలించారు. రైతు సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని, నిర్దేశిత సి.ఎం.ఆర్. లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా వారోత్సవాలు



**బెల్లంపల్లి, మే 29, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆదేశానుసారం బెల్లంపల్లి మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలోని 71 స్వయం సహాయక సంఘాలకు 8 కోట్ల 11 లక్షల 25 వేల రూపాయల తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ద్వారా రుణాలను ఇప్పించారు. మేకల పెంపకం కోసం ఎన్ఆర్ఎల్ఎం కింద నాలుగు లక్షల రూపాయలను, వరి ధాన్యం కొనుగోలు చేసిన గ్రామ సంఘాలకు సేవా రుసుము కింద ఒక లక్ష 18 వేల 119 రూపాయలు చెక్కు రూపకంగా అందజేశారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న అన్ని సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. బెల్లంపల్లి మండలంలో గ్రామ సంఘాల భవనాల నిర్మించిన సర్పంచులను సన్మానించారు. మండలంలో ఉత్తమంగా నిలిచిన గ్రామ సంఘాల బాధ్యులను, లక్పతి దీదీ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రామచందర్, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, ఏపీఎం విజయలక్ష్మి, మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం అన్లోడింగ్, కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

**● జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా...**



**కడెం, మే 29(జనం సాక్షి) :** జిల్లాలో ధాన్యం అన్లోడింగ్, కొనుగోలు ప్రక్రియను అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఖానాపూర్, కడెం మండలాల్లోని పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసి, క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. ఖానాపూర్ మండలం సత్తనపల్లి గ్రామంలోని ఏఆర్ఎస్ (సూ-సా) రైస్ మిల్లుతో పాటు కడెం మండలంలోని లక్ష్మీ అన్నపూర్ణ రైస్ మిల్లు, నవాబ్‌పేట్, పెద్దబెల్లాల్, నచ్చన్ ఎల్లాపూర్ గ్రామాల్లోని పలు రైస్ మిల్లులను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మిల్లుల్లో జరుగుతున్న ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు.మిల్లుల నిల్వ సామర్థ్యం, ఇప్పటివరకు అన్లోడ్ చేసిన ధాన్యం వివరాలు, అందుబాటులో ఉన్న ఖాళీ స్థలం, రోజువారీ సగటు అన్లోడింగ్ సామర్థ్యం తదితర అంశాలపై అధికారులను, మిల్లు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మిల్లుకు సంబంధించిన పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్లోడింగ్ ప్రక్రియలో ఆలస్యం జరగకుండా అవసరమైన మేరకు ఎక్కువమంది హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని మిల్లు నిర్వాహకులకు సూచించారు. స్థానిక అధికారులు రైస్ మిల్లుల వద్ద అన్లోడింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ, లారీలు త్వరగా ఖాళీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వేచి ఉండే పరిస్థితి తలెత్తకుండా, సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని స్పష్టం చేశారు.మిల్లుల తనిఖీ అనంతరం కడెం మండల తహసిల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కలెక్టర్ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వివరాలు, ఇప్పటివరకు సేకరించిన ధాన్యం, ఇంకా కొనుగోలు చేయాల్సిన ధాన్యం పరిమాణంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో, మిగిలిన ప్రక్రియను కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలు, సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, తహశీల్దార్లు సుజాత, మొయినుద్దీన్, ఎంపీడీవోలు రాధ, అరుణ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు బాలల అభివృద్ధికి గొడ్డలిపెట్టు

- ఏజెన్సీ ఏరియాలో 100 శాతం బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కట్టుబడి ఉండాలి
- ఐటిడిఏ అదనపు ప్రాజెక్టు అధికారి కుమ్రం నాగోరావు
- పుత్తడి బొమ్మకు పుస్తెలు కాదు, పుస్తకాలు కావాలి
- బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలి
- జిల్లా సంక్షేమ అధికారి ఈపి ప్రేమలత

**ఏటూరునాగారం, మే 29(జనంసాక్షి) :** 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో “బాల్య వివాహం – బతుకు ఆగం” నినాదంతో బాల్య వివాహాల నిర్మూలనపై బుధవారం ఐటిడిఏ ఏటూరునాగారం సమావేశ మందిరంలో



వివాహాల నిర్వాహకులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారిణి ఈపి ప్రేమలత అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో ఎస్ఎస్ తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాలకు చెందిన పురోహితులు, ఖ్వాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు, ఫ్లెక్సీ లు ముద్రించేవారు, క్యాటరింగ్ మరియు బ్యాండ్ మేళం నిర్వాహకులు తదితరులతో పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సుకు ఐటిడిఏ అదనపు ప్రాజెక్టు అధికారి కుమ్రశీ నాగో రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ప్రాజెక్టు అధికారి శ్రీ కుమ్రశీ నాగో రావు మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలల అభివృద్ధికి గొడ్డలిపెట్టు అని, బాల్య వివాహాలను అరికడితేనే బాల బాలికల భవిష్యత్తుకు భరోసా లభిస్తుందని, ఏజెన్సీ ఏరియాలో 100 శాతం బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కట్టుబడి ఉండాలని, తద్వారా అందరూ కలిసి సమిష్టిగా ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఐటిడిఏ అదనపు ప్రాజెక్టు అధికారి కుమ్రశీ నాగో రావు అన్నారు. బాల్య వివాహాల సమాచారం ముందుగా తెలిసే అవకాశం పురోహితులు, ఖ్వాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు మొదలగువారికి ఎక్కువగా ఉంటుందని, వారు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి బాల్య వివాహాలను అడ్డుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సమాచారం ముందుగానే తెలిసే అవకాశం ఉన్నందున ప్రజల సహకారం ఉంటే జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.




## రాత్రి 10:30 తర్వాత షాపులు తెరిస్తే కఠిన చర్యలు

- ఆత్మకూరు సీఐ సంతోష్

**ఆత్మకూరు, మే 29: (జనం సాక్షి):** ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి 10:30 గంటల తర్వాత దుకాణాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు సీఐ హెచ్చరించారు. ఈ మేరకు గురువారం గూడెప్పాడు సెంటర్లోని వివిధ షాపులకు నోటీసు జారీ చేశారు. కొన్ని షాపులు అనుమతించిన సమయం దాటిన తర్వాత కూడా తెరిచి ఉంచడం వల్ల ప్రజలకు అసౌకర్యం, శాంతి భద్రతలకు భంగం కలుగుతోందని పోలీసులు తెలిపారు. దీంతో అన్ని దుకాణ యజమానులు రాత్రి 10:30 గంటల లోపే షాపులు మూసివేయాలని ఆదేశించారు. అదేవిధంగా షాపుల వద్ద క్రమశిక్షణ పాటించడం, రోడ్లపై అడ్డంకులు లేకుండా చూడడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆత్మకూరు సీఐ స్పష్టం చేశారు.

## కంఠాత్మకూర్ లో పౌర హక్కుల దినోత్సవం

నడి కూడ మే 29 (జనం సాక్షి) : నడికుడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ రాణి సర్పంచ్ కొంగంటి తిరుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ప్రభుత్వ పథకాలు అందేలా గ్రామపంచాయతీ పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో,గిర్దవరి,జిపిఓ,కారోబార్,స్థానిక నాయకులు,గ్రామ ప్రజలు,పెద్దలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ

**గీసుకొండ, మే 29, (జనం సాక్షి) :** ఓటరు జాబితా సవరణలో కీలక పాత్ర పోషించాలి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హనుమకొండ పరకాల నియోజకవర్గ పరిధిలోని గుడేప్పాడ్ క్రాస్ రోడ్స్‌లో ఉన్న ఎన్.ఎస్.ఆర్ కన్వెన్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల (బీఎల్ఏ) శిక్షణా కార్యక్రమం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి అయూబ్,టీపీసీసీ పరకాల నియోజకవర్గ పరిశీలకుడు డాక్టర్ పులి అనిల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లు కీలక బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు. ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు,తప్పులు లేని ఓటరు జాబితా తయారీలో కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టనున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం వివరాలను తెలియజేస్తూ,జూన్ 25 నుంచి జూలై



24,2026 వరకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని కనీసం మూడు సార్లు సందర్శిస్తారని తెలిపారు. ఈ సమయంలో బీఎల్ఏలు స్థానికంగా ఉండి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ,సేకరణ ప్రక్రియను పర్యవేక్షించాలని సూచించారు. జూలై 31,2026న ముసాయిదా ఓటరు జాబితా విడుదల కానుందని,అందులో అర్హుల పేర్లు ఉన్నాయో లేదో పరిశీలించాలని చెప్పారు. ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారమ్‌లను ఆన్‌లైన్ ద్వారా కూడా పూర్తి చేయవచ్చని,ఈ సౌకర్యంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు,జిల్లా కమిటీ సభ్యులు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు,వివిధ అనుబంధ విభాగాల నాయకులు,పెద్ద సంఖ్యలో బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..**

**వరంగల్ ప్రతినిధి, మే 29 (జనంసాక్షి):** జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా నిర్వహించి, కొనుగోలు చేసిన వడ్లను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమీక్షలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాముగర్లతో కలిసి రైస్ మిల్లర్లు, కాంట్రాక్టర్లు, మండల ఏపీఎంలు (డీఆర్‌డీఏ), నోడల్ అధికారులు (డీసీఓ)లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు సకాలంలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు.రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా ఓపీఎంఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత ఇన్‌చార్జ్‌లకు సూచనలు చేశారు. జిల్లాలో ఎక్కడా గన్ని సంచుల కొరత, రవాణా వాహనాల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని



అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పి సీఈఓ రామ్ రెడ్డి, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమా ఉమారాణిలు, జిల్లా రవాణా శాఖ అధికారి శోభన్ బాబు, డీఎంసీఎస్ సంధ్యారాణి, డీసీఎస్ఓ, కిష్టయ్య, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి సంబంధిత అధికారులు బొల్లికుంట పిపిసి కెంటర్ ను తనిఖీ చేశారు. పీపీసీలో నిల్వ ఉన్న ధాన్యం బస్తాలను రేపటిలోగా మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## ఉద్యమ కారుల పోరం మండల అధ్యక్షులుగా మేకల రాజకుమారి..



ఎల్కతుర్తి (జనం సాక్షి) : ఉద్యమకారుల మండల అధ్యక్షురాలు మేకల రాజకుమారి నీ అనుకోవడం జరిగిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మల మనోహర్ అన్నారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమములో పాల్గొన్న ప్రతి ఒక్కరు ఉద్యమ కారులుగా మిగిలి పోతారని పోరాడితే పోయేది ఏమిలేదు బానిస సంకెళ్ళు తప్ప అ నినాదంతో ముందుకు వెళ్ళి తెలంగాణ సాధించుకున్నామని ఈ సందర్భంగా మనోహర్ అన్నారు ఈ కమిటిలో ప్రధాన కార్యదర్శిగా గుగులోతు కమల భాయ్, ఉపాధ్యక్షురా రాలుగా శిధిరం రాధమ్మ కార్యవర్గ సభ్యులుగా, గుండేటి శ్రీలత పోతర బోయిన వజ్రమ్మ పోతర బోయిన విజ్జమ్మ లను ఎన్నుకోగా మండల అధ్యక్షురాలు మేకల రాజకుమారీ మాట్లాడుతూ 2001 నుండి 2014 దశ ఉద్యమకారులను గుర్తించి అప్పటి ఉద్యమంలో దాదాపు 269 మంది ఉద్యమకారులు వివిధ రకాలుగా బలి, దానాలు,చేసుకోవడం జరిగింద నీ అన్నారు 2014 వరకు కూడా తెలంగాణ ఉద్యమములో ఎందరో అశు వులు. భాషారానీ ఈ సందర్భంగా వారు అన్నారు అదే విధంగా ఉద్యమ కారులందరూ ఈ నెల 31 న జరగబోయే అటువంటి ఉద్యమకారుల సదస్సులో పాల్గొనాలని అన్నారు.

## రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడిగె సతీష్‌గౌడ్**



**గూడూరు, మే29 (జనంసాక్షి):** రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ మానుకోట జిల్లా నాయకులు బుడిగే సతీష్ గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి,డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ సూచనల మేరకు శు క్రవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని బ్రాహ్మణపల్లి, ఏపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యే మురళీనాయక్ క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారని బుడిగె సతీష్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ అంటేనే రైతుపక్షాన నిలిచే పార్టీ అని,రైతులకు కాంగ్రెస్‌తోనే న్యాయం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూనెం యాకయ్య, బత్తుల రామన్న,మేరుగు మధు,భూపతి శ్రీనివాస్, కారింగుల శ్రీను,యాకాచారి, ఈరబోయిన వెంకన్న,వీరన్న, ఈశ్వర్,మణిపటేల్, దారావత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ కమిటీ నియామకం

**చిట్యాల, మే 29( జనం సాక్షి):** చిట్యాల మండలం యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గండ్ర సత్యనారాయణ రావు, భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిట్యాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ ఆధ్వర్యంలో చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ కమిటీ, గ్రామ కమిటీ అధ్యక్షుల నియామక పత్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గోల్కొండ నాగరాజ్,ఎలగొండ చిరంజీవి,అధికార ప్రతినిధి చెట్కూరి రాజ్, మండల కార్యదర్శి ఏకు కిషన్, బద్రి కోశాధికారి ఈరగోని రాజు,అమరేందర్ సోషల్ మీడియా ఇన్చార్జ్ బలగు నీలేష్ తిరుమలాపూర్ యూత్ అధ్యక్షుడు కాల్వచర్ల రాంబాబు,చల్లగారీగ యూత్ అధ్యక్షులు కట్ల మహేష్, జడలు పేట యూత్ అధ్యక్షులు మెరుగు వెంకటేష్,గోపాలపురం యూత్ అధ్యక్షులు పిసరి రాజేష్, దూద్ పల్లి యూత్ అధ్యక్షులు పోశాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.